

శ్రీ వేదమాత్రే నమః      ఓమ్      జయ జయ శంకర

తెలంగాణా రాష్ట్ర
దేవాదాయ ధర్మాదాయ శాఖ సౌజన్యంతో

**శ్రీ కాంచీ కామకోటి పీఠ పరిపాలిత శ్రీ పద్మావతీ సమేత**
**శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన సహకారముతో**



## శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)

# శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభలు

## 21 వ వార్షిక విద్వత్సమావేశములు - వేద పరీక్షలు



సమాజ పీఠ ధర్మాణాం విజయశ్రీకరం గురుమ్ ।
శ్రీ శ్రీ శ్రీ విజయేన్ద్ర శ్రీ సరస్వతి యతిం నుమః ॥



జ్ఞానానన్దఘనా యస్య మూర్తి ర్వాచశ్చ భావనాః ।
శ్రీ శ్రీ జనార్దనానన్ద సరస్వతి యతిం నుమః ॥

**2021, అక్టోబరు 28, 29, 30, 31 తేదీలు . గురు - ఆది వారములలో**

**-: సభాస్థలం :-**

**శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము,**
**సచివాలయ నగర్ రోడ్డు, వనస్థలిపురం, హైదరాబాద్.**

తెలంగాణ ప్రాంత వేదశాస్త్ర విద్వాంసులు - వేద విద్యార్థులు - వేదవిద్యాభిమానులందరకును

## సాదర సమాహ్వానము


శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)
ఇ.నెం. 1-6-1/2/6, చైతన్యపురి, హైదరాబాద్ - 500060.
Ph : 9490513438, 9849011009, 9704706667
email: sjssstrust@gmail.com, www.sjssstrust.org

శ్రీ వేదమాత్రే నమః

**కుక్షౌ తిష్ఠతి యస్యాన్నం వేదాభ్యాసేన జీర్యతే।**
**కులం తారయతే తేషాం దశపూర్వం దశాపరమ్ ॥**

తెలంగాణా రాష్ట్రములో సాంప్రదాయిక వేదవిద్యావ్యాప్తికై **శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)** వారు గత **21 సం॥లుగా** ప్రతి సంవత్సరము **శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభలను** జరుపుచుండుట, తద్వారా, వేదవిద్య ఉత్తరోత్తరాభివృద్ధి నందుచుండుట అందరకు తెలిసినదే.

ఈ సంవత్సరము ఈ **21వ వార్షిక విద్వత్సభలు హైదరాబాదులో**ని వనస్థలిపురము నందలి సచివాలయ నగర్ రోడ్డులో గల **శ్రీ కాంచీ కామకోటి పీఠ పరిపాలిత శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము** నందు **28-10-2021 నుండి 31-10-2021** వరకు నిర్వహించుకొనుటకు భగవత్సంకల్పము అయినది.

**జగద్గురువులు, నాటి శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులు, పరమహంస పరివ్రాజకాచార్యవర్యులు బ్రహ్మీభూత శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతీ స్వామి వారి అనుగ్రహ కరకమలములతో** 1991 సంవత్సరములో ప్రతిష్ఠింపబడ్డ **శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయము** నాటి నుండి నేటి వరకు అత్యంత వైభవోపేతముగా విరాజిల్లుతూ శ్రీ పద్మావతీ అమ్మవారు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారల కరుణా కటాక్షములతో భక్తులపాలిట కొంగు బంగారమై కాపాడుతూ విరాజిల్లుతున్న విషయము అందరకు అనుభవైకవేద్యమే. అలాగే ప్రతిసంవత్సరము జరిగే బ్రహ్మోత్సవాలలో విశేషమైనటువంటి ఆధ్యాత్మిక మంత్ర, తంత్ర, జప అనుష్ఠానములతో పాటు తరచు పౌరాణిక నాటక సప్తాహాలను కూడా నిర్వహిస్తూ అందరలోను ఆధ్యాత్మిక వికాస జ్యోతిని పెంచుతూ భక్తులను అనుగ్రహించుచున్న పరమ పవిత్రమగు ఈ **శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానములో ఈ శ్రీ తెలంగాణా వేద విద్వన్మహాసభల 21వ వార్షికోత్సవములను నిర్వహించుకోగలగడం మన తెలంగాణా ప్రాంతములో వేదవిద్యావికాసానికి ఒక గొప్ప శుభ సూచకము.** అలాగే మనందరలకు ఆ వేదమాత మహానుగ్రహమే అని భావించుచున్నాము.

ప్రముఖ న్యాయవాది, సంఘసేవకులు, ఆధ్యాత్మికవేత్తయును అగు ఈ దేవాలయ చైర్మన్ **శ్రీ కే.లక్ష్మయ్య గారి ఆధ్వర్యములోని దేవస్థాన కమిటీ సభ్యులును, అలాగే ప్రముఖ వైద్యులు, కళాకారులును, ఆధ్యాత్మికవేత్తయును అగు డా॥ చింతలపాటి శూలపాణి గార్లు తెలంగాణా ప్రాంత వేదవిద్యావికాసానికై నడుం బిగించి ఈ 21వ శ్రీ తెలంగాణా వేద విద్వన్మహా సభలకు తమవంతు బాధ్యతగా ముందుకు వచ్చి ఈ సభలు వైభవోపేతముగా నిర్వహించాలనే మహాశుభసంకల్పముతో** చక్కటి ఆతిథ్యమును, వసతిని ఇచ్చుచున్నందుకు వారికి మా హృదయపూర్వక ధన్యవాదములు.

**4 రోజుల పాటు జరిగే ఈ సభలలో** వేద పండితులచే వేదస్వస్తి, వేద పారాయణములు, వేద విద్యార్థులకు **4 వేదములలో, 8 శాఖలలో పరీక్షలు** నిర్వహించబడును. **సుమారు 300 మంది వేదవిద్యార్థులు** హాజరగుదురు. ఉత్తీర్ణులయిన **విద్యార్థులకు జయపత్రికా ప్రదానములు** కూడా ఉండును. **ధర్మపురి శ్రీ పీఠాధిపతులు ప.ప. శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి వారు,** శ్రీగురు మదనానంద సరస్వతీ పీఠాధిపతులు ప.ప. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారు ఈ సభలకు విచ్చేసి మనలందరలను అనుగ్రహించెదరు. అలాగే **సుమారు 100 మంది** ప్రముఖ వేద శాస్త్ర విద్వాంసులు, పుర ప్రముఖులు మున్నగు వారందరు కూడా పాల్గొని వారి వారి సందేశములను ఇచ్చెదరు.

మన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు గౌ॥ **శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి గారు**, ప్రభుత్వ సలహాదారులు **శ్రీమాన్ కే.వి.రమణాచారి గారు**, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనరు **శ్రీ అనిల్‌కుమార్ గారు** ఈ **శ్రీ తెలంగాణా వేదవిద్వన్మహా సభల** నిర్వహణకు సంపూర్ణ సహకారము లను అందిస్తున్నారు. వారికి మా ట్రస్టు తరపున కృతజ్ఞతలు తెలియపరచుకొనుచున్నాము.

ఈ సభలకు తిరుమల తిరుపతి దేవస్థానము వారు పండితుల సంభావన నిమిత్తము యథాశక్తి ఆర్థిక సహాయమును చేయుచున్నారు. వారికి మా హృదయపూర్వక ధన్యవాదములు.

తెలంగాణా రాష్ట్రములో ఈ వేదసభలు బలపడి భవిష్యత్తులో వేదవిద్యార్థుల సంఖ్య మరింత పెరిగి, సాంప్రదాయక వేదాధ్యయనము పెంపొంది, తద్వారా, ఈ ప్రాంతము **వేదసీమ** గా పూర్వ వైభవమును సంతరించు కొనుటకు ఈ సభలు పునాదిరాయి వంటివి.

**మన లక్ష్యము ప్రతి జిల్లాలోను కనీసము 100 మంది వేద పండితులు తయారగుట. ఇందు నిమిత్తము ప్రతి జిల్లాకు కనీసము ఒక వేదపాఠశాల ఏర్పాటు చేయుట, ప్రతి జిల్లాలోను వేదసభ నిర్వహించుట.** నిరపేక్షముగా జరుగుచున్న ఈ వేదపురుష సేవలో మన దేశ / రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికై ఆస్తిక మహాశయులందరు పూనుకొని ఈ సభలలో స్వయముగా పాల్గొని, ఈ తపస్సును పోషించి, వేద పురుషుని పరిపూర్ణ ఆశీస్సులను పొందవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

## శ్రీ జనార్ధనానన్ద సరస్వతీ వేదవిద్వన్మహాసభ ఆవిర్భావ, ఆవశ్యకతలు

భారతీయ విజ్ఞానమునకు, సంస్కృతికి పునాది వేదములే. లోకములో అందరకు సుఖశాంతులు తప్పనిసరి. వాటికి ఆధారము ధర్మమే. అట్టి ధర్మమును తెలుపునవే **వేదములు.** అవే మన భారతీయుల జీవనాడులు. మన అందరి క్షేమమునకై, మన భావితరాల క్షేమమునకై వైదిక విజ్ఞాన సంస్కృతి, చైతన్యములను సజీవముగా పదిలపరచుకొనుట మనందరి కర్తవ్యము.

**శ్రీశ్రీశ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వాముల వారు** (పూర్వాశ్రమములో "సాంగ స్వాధ్యాయ భాస్కర" కుప్పా లక్ష్మావధానులు గారు) వేద వేదాంగ వేదార్థములను, వేదాంతాది శాస్త్రములను సాంప్రదాయికముగ అధ్యయనము చేసి, ధర్మాన్ని ఆచరించి, బోధించి, ప్రచారము చేసి పరమపదించిన పూర్ణ పురుషులు. కాల ప్రభావమున కనుమరుగగుచున్న సాంప్రదాయిక వేదాధ్యయన అధ్యాపనాదులను పునరుజ్జీవింప జేయుటకై వారు మన తెలుగునాట అంతయు వేదసభలను ఏర్పరిచి ఈ రంగమున ఎనలేని కృషి సలిపియుండిరి.

**శ్రీ జనార్ధనానంద సరస్వతీ సంస్కృతి ట్రస్టు** వారు శ్రీ స్వాముల వారి ఆశయములను సాకార మొనర్చుటకై, వారి ఆదేశానుసారము, గత 12 సం॥లుగ **శ్రీ రాయలసీమ వేదవిద్వన్మహా సభలను**, గత 21 సం॥లుగ **శ్రీ తెలంగాణ వేదవిద్వన్మహా సభలను,** గత 6 సం॥లుగ **స్మార్త విద్వత్సభలను,** గత 9 సం॥లుగ వేసవికాలములో 15 రోజుల పాటు **సంధ్యావందన శిక్షణా శిబిరమును** నిర్వహించుచున్న సంగతి మీకు అందరకును తెలిసినదే.

2002లో జరిగిన **ప్రప్రథమ వేదవిద్వన్మహా సభకు** కేవలం **5గురు విద్వాంసులు, 10 మంది వేదవిద్యార్థులు మాత్రమే హాజరైనారు.** భగవదనుగ్రహమున, శ్రీస్వామివారి సంకల్పబలమున, పీఠాధిపతులు, గురువుల ఆశీస్సులతోను, ఆస్తికవర్యులు, వదాన్యులు, ప్రభుత్వ నాయకులు, సంస్థ కార్యకర్తల కృషి, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లితండ్రుల భక్తిశ్రద్ధలు, మన కృషి ఫలించి, దినదినాభివృద్ధిగ ఇంతితై ....యన్నట్లు 2021 ఫిబ్రవరిలో హైదరాబాదులో జరిగిన **శ్రీ తెలంగాణా వేదవిద్వన్మహా సభ 20వ వార్షిక సభలలో** 227 మంది విద్యార్థులు, 60 మంది పండితులు

పాల్గొనిరి. 4 వేదములలో, 6 శాఖలలో పరీక్షలు జరిగినాయి. వెరసి మన సంస్థలో ఇప్పటికి 12 మంది ఘనపాఠులు, 42 మంది క్రమపాఠీలు, 90 మంది మూలాన్తము, సంహితా బ్రాహ్మణాదులలో 190, వెరసి 336 మంది పట్టాలను పొందియున్నారు. (ఘనాన్త, క్రమాన్త, మూలాన్తముల వారు వివిధ దేవాలయములలో వేద పారాయణ కర్తలుగా జీవనోపాధిని కూడా పొందుచున్నారు).

ఈ సభలిట్లు ఉత్తరోత్తరాభివృద్ధిగ విజయవంతములగుటకు కారణభూతులగు వేదవేద్యుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారు (తి.తి.దే.), శ్రీ కాంచీ, శ్రీ శృంగేరీ, శ్రీ పుష్పగిరి, శ్రీ అహోబిల, మంత్రాలయ, అవధూత దత్త పీఠ, శ్రీ మదనానంద సరస్వతీ, ధర్మపురి శ్రీపీఠ, శ్రీమదుభయ వేదాన్తాచార్య పీఠాధిపతులు మున్నగు గురువర్యులు అందరకును కృతజ్ఞతాపూర్వక సాష్టాంగ వందనములు. అట్లే, అనునిత్యము సర్వవిధముల ప్రోత్సాహమందించుచు మమ్ములను ముందుకు నడుపుచున్న శ్రీ కే.వి.రమణాచారిగారు (ప్రభుత్వ సలహాదారులు), శ్రీ గట్టు నారాయణ గురుజీ గారు మున్నగు ప్రముఖులెందరో అందరకు పేరుపేరునా వందనములు.

**ఈ వేదపరీక్షలు, సభలు నిరంతరముగా ప్రతి సంవత్సరము నిర్వహించుటకు, తద్వారా సాంప్రదాయిక వేదవిద్యా వ్యాప్తి సంపూర్ణముగా జరుగుటకు వదాన్యులు పూనుకొని ఈ ట్రస్టు శాశ్వత నిధికి తగు సహాయ సహకారములు అందించ వలసినదిగా ప్రార్థిస్తున్నాము.**

**తూములూరి శాయినాథ శర్మ**
**చైర్మన్**
**శ్రీ జనార్దనానన్ద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు (రి)**

## అక్టోబరు 28 నుండి 30 వరకు జరుగు కార్యక్రమ సంగ్రహ వివరములు

**ఉ. 7:00 ల 12:00** : గణపతి పూజ, గోపూజ, గురువన్దనము, విద్యార్థులకు 4 వేదములలోను పరీక్షలు, విద్యార్థులచే వేదస్వస్తి, వేద విద్వాంసులచే వేద పారాయణలు, ఆధ్యాత్మిక గోష్ఠి

**సా. 6:00 ల 8:00** : సార్వజనీక సభ, వేదస్వస్తి, వేద పరీక్షలు, పండితులచే ఆధ్యాత్మిక ప్రవచనములు, ప్రముఖుల ఉపన్యాసాలు, ప్రసాద వితరణ.

## అక్టోబరు 31 న జరుగు కార్యక్రమ సంగ్రహ వివరములు

**ఉ. 7:00 ల 09:00** : గురువన్దనము, వేదవిద్యార్థులచే వేదస్వస్తి, వేద విద్వాంసులచే వేదస్వస్తి.

**ఉ. 9:00 ల 12:00** : సార్వజనిక సభ
పండిత ప్రవచనాలు, ప్రముఖుల ఉపన్యాసాలు, విద్యార్థులకు జయపత్రికా ప్రదానములు, పండిత సత్కారములు, ప్రసాద వితరణ.

**మరిన్ని వివరములకు :** 9704706667 9492925133 9849658030
9246585665 7702717772 8008391458

**విరాళములకు**

విరాళములను పంపు దాతలు చెక్కు / డ్రాఫ్ట్ ద్వారా గాని S.J.S.S.S.TRUST పేరున 1వ పేజీలో గల అడ్రస్సునకు పంపి, వాటి వివరములను sjssstrust@gmail.com కు తెలయజేసి. రశీదును పొందగలరు. నగదు రూపములో విరాళములను ఇచ్చువారు రశీదును తప్పక తీసుకొనగలరు.

బ్యాంకు వివరములు : S.J.S.S.S.TRUST, SB A/c No. 52340100002126 of Bank Of Baroda, Uppal Branch, IFSC Code : BARB0UPPALX (Pls read it as BARB ZERO UPPALX)